
యెండ మండిపోతోంది. వేడి గాలి వీస్తోంది. తారురోడ్డు సెగలు కక్కుతోంది. పట్నానికి పదిహేను మైళ్ల దూరంలో అందమైన 'యింపాలా కారు' ఆగిపోయి వుంది. దాని యజమానురాలైన కిరణ్మయి కారుని కదిలించాలని విశ్వ ప్రయత్నం చేస్తోంది. యెన్నో మైళ్ళు యెంతో వేగంగా దూసుకుపోయే కారు అర అంగుళం కూడా 'కదలను' అన్నట్లు మొండికేసింది!

అయిదు లక్షలకి అధికారిణి అయిన కిరణ్మయి డ్రైవరు లేకుండా ఇలా ప్రయాణం యెప్పుడూ చేయదు. కిరణ్మయి భర్త మన్‌మోహన్ అసలు ఇలా ఒంటరిగా వెళ్ళనీయడు.

"నీకెంత బాగా డ్రైవింగ్ వచ్చినా 'సిటీ' బైటకి మాత్రం వెళ్ళకు. కారు "కాస్త 'ట్రబుల్' యిచ్చినా ఇబ్బందిపడిపోతావు," అని మెత్తగానే గట్టిగా మందలిస్తాడు. ఇవాళ ఆయన 'టూర్' వెళ్ళటం డ్రైవరు శలవు పెట్టడం సిటీకి ఇరవై మైళ్ళ దూరంలో వున్న ఫ్రెండ్స్ విందుకి పిలవటంవల్ల కిరణ్మయి ఒంటరిగా వెళ్ళక తప్పలేదు. అయితే యెనిమిదేళ్ళ యేకైక పుత్రుడిని వెంట తీసుకుని బయలుదేరింది. కారు కాస్తా గమ్యం చేరకుండానే మధ్యలో ఆగిపోయింది.





ఒక ఊర్లో ఒక యువకుడుండేవాడట. వాడొట్టి పిసినారి. వాడెంత పిసినారి అంటే వాడిదగ్గర ఒక రొట్టె ఉండేదట. వాడు రోజూ దాన్ని నీళ్ళలో 5 నిమిషాలు ఉంచి ఆ నీళ్ళు తాగేవాడట. వాడు ప్రతీరోజు ఈ విధంగానే చేసేవాడట. చివరికి ఓరోజు వాడికి పిల్ల పెత్తన మొచ్చింది. పిల్ల తండ్రి వాడిని చూసి బాగు న్నాడనుకొన్నాడు. రాత్రి వాడు కాబోయే మామగారిని భోజనానికి పిలిచాడట. తనలాగే మామగారికి కూడా ఆ రొట్టె నీళ్ళే ఇచ్చాడట. అంతటితో అది ఆగిపోయింది. ఉదయం మామ గారు వెళ్తుంటే ఆ పుత్రుడు అడిగాడట సంగతే మిటి (పెళ్ళి సంగతి).

మామ : అంతా బాగానే వుందోయ్. మరి నీ విలాగ ఖర్చు పెడుతుంటే, నా బిడ్డ సంసా రము ఏమవుతుందోనని బాధ'

యువకుడు : (తను పెట్టింది తక్కువేమో నని మనసులో అనుకుని) మరి మీరెలాగ చేస్తున్నారు?

మామ ఏమీలేదు, ప్రతిరోజు పళ్ళె ములో నీళ్ళు పోస్తాను. అందులో ఒక రొట్టె నీడ పడేటట్టుగా కాసేపు చేస్తాను. తరువాత నీళ్ళు తాగేసేది. ఈ విధంగా ఐదారుసార్లు చేస్తే చాలు కడుపు నిండిపోతుంది. 5, 6 గంటల వరకు ఆకలి మాటే లేదనుకో!

యువకుడు : నాకు తెలీక ఇన్నాళ్ళు దుబారా చేశాను. ఇప్పట్నుంచి తప్పకుండా మీరు చెప్పినట్లుగానే చేస్తాను.

మామ తృప్తిగా వెళ్ళిపోయాడు.

—పి. రామబ్రహ్మమురాజు, అనంతపురం

★

భార్య భర్తతో : పాలన్నీ పిల్లి తాగేసింది ఈ పూట టీ ఎలాగండీ?

కొడుకు : అమ్మా! ఉదయం నాన్న పని పిల్లతని బుగ్గలు గిల్లితే పాలు కారేటట్టుగా వున్నవంటున్నారు. పాలు పట్టుకు రమ్మంటావే

కొత్తగా దగ్గు మందు తయారుచేసే కంపెనీకి వారి ఏజెంటునుంచి లెటరు ఇలా వచ్చింది.

సర్!

ఇచ్చట నేను ఫలాన లాడ్జిలో విపరీతమైన దగ్గుతో బాధపడుతున్నాను తమరు ఇచ్చిన శాంపిల్సు అయిపోయినవి. దయతో వెంటనే అవసరమగు శాంపిల్సు డైరక్టుగా అందునటు బుక్ చేయగలరు.

—వేముల వెంకటేశ్వరరావు, భీమవరం

బాబు డోర్ తీసుకుని కిందకి దిగాడు.

"మమ్మీ! కారు కదలటంలేదు యిప్పు డెలా" అందంగావున్న బాబు అమాయ కంగా అడిగాడు.

"కదులుతుంది బాబూ! మరేం ఫర్లేదు" కొడుక్కి ధైర్యం చెప్తోందేకానీ. లోపల భయంగానేవుంది. కారుని పరీక్షిస్తోంది.

"మమ్మీ- వాటర్" యెండవైపు కళ్ళు చిట్లించి చూస్తూ ముఖాన పట్టిన చెమటని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ అడిగాడు.

కిరణ్మయి చుట్టూ చూసింది. యెక్కడా నీళ్ళు వున్నజాడ కన్పించటంలేదు. రోడ్డుకి యిటూ, అటూ కొండలు తప్ప మరేంలేవు. ఆ దారివెంట యెవరూ నడవ టంలేదు. ఓ పావుగంట క్రితం కాబోలు రెండెడ్ల బళ్ళు నాలుగు వెళ్ళటం చూసిన గుర్తు వచ్చింది! అసలు కిరణ్మయికి కారులో పోతూవుంటే నాటుబళ్ళు అడ్డం వస్తే చాలు చెడ్డ చిరాకు వచ్చేస్తుంది.

మెల్లగా సాగిపోయే ఆ బళ్ళు వాటి మీద కూర్చున్న నీరకావి బట్టల ఆసా ములూ వాళ్ళ చేతుల్లో వుండే బారెడు చుట్టలూ చూస్తే తగని అసహ్యం వేస్తుంది కిరణ్మయికి.

'మన ఇండియా ఇంకా ఈ నాటుబళ్ళ మీదే నడుస్తోంది. ఇదే ఫారిన్ అయితే ఇలాంటి బళ్ళు మ్యూజియమ్‌లోకూడా కన్పించవు. అనుకుని విసుక్కుంటుంది. అసలువీళ్ళు మనుషులేనా! ఏం జీవితాలు వీళ్ళవి ఛీఛీ! ఇంతకుమించి ఆలోచించ టానికే విసుగు.

కిరణ్మయికి అందం వుంది. ఆస్తి వుంది. భర్తకి హోదా వుంది. అంతకి మించి అతని ప్రేమ వుంది. రత్నం లాంటి ఒకే ఒక అబ్బాయి వున్నాడు. ముద్దుగా, బొద్దుగా, తెలివిగా వుంటాడు బాబు. ఆమెకి అయిదంతస్తుల మేడవుంది. యింపాలా కారు వుంది. జల్సాగా తిరగ టానికి ఫ్రెండ్స్ (ఆడా, మగా) వున్నారు. చూడటానికి సినిమాలూ డాన్సు ప్రోగ్రా ములూ వున్నాయి. యిన్ని వున్నా ఆమెకి మధ్య మధ్య అశాంతి కూడా వుంటూ వుంటుంది. అసలు ఈ అశాంతి యెప్పు డెప్పుడంటే.

తన యిల్లులాంటి యిల్లు మరెవరికన్నా వున్నదని చూసినప్పుడు, తన కారులాంటి కారు మరొకరు కొనుక్కున్నప్పుడు, తను కట్టుకునేలాంటి చీరెలు మరొకరు కట్టు కున్నది చూసినప్పుడు, తన బాబులాంటి యేకైక పుత్రుడు యెవరికైనా వున్నది చూసినప్పుడు చాలా చాలా అసహనంగా "ఫీల్" అవుతుంది కిరణ్మయి.

ఈ అశాంతి నుంచి బైటపడటానికి చాలా కష్టపడవల్సి వస్తుంది అతిసుకు మారురాలు అయిన కిరణ్మయి. అసలు కిరణ్మయి యిల్లుదాటి యెక్కడికి వెళ్ళినా హేండ్‌బ్యాగ్‌లో చాలా డబ్బు ఉంచుకుం టుంది. ఈ డబ్బు అనేది దగ్గర వుంటే 'ఈ ప్రపంచంలో కొనలేనిది ఏదీ లేదు' అనే నమ్మకం.

అలాగే ఈ రోజు కిరణ్మయి హేండ్ బ్యాగ్‌లో చాలా నోట్లున్నాయి. కానీ తన కొడుకు "దాహం" అని అడిగితే చూపు అందినంత దూరంలో నీళ్ళు మాత్రం కన్పించటంలేదు. ఇటూ, అటూ చూస్తోంది వేడిగాలికి ముఖం అంతా మండుతూన్న ట్లుంది. ఇంత యెండలో ఇక్కడ నీళ్ళు ఎలా దొరుకుతాయి అని ఆలోచిస్తోంది. ఆలోచనల్లో ఒక నెల క్రితం జరిగిన విషయం గుర్తుకి వచ్చింది.

డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని ఆదరా బాదరాగా టిఫిన్ తింటూనే దిన పత్రిక చదువుతూ మన్‌మోహన్ చెప్పిన ఒక వార్త గుర్తుకు వచ్చింది. "కిరణ్! ఈ వార్త చదివావా! మన సిటీకి పదిహేను మైళ్ళ దూరంలో వున్న చిన్న గ్రామాల్లో ప్రజలు తాగే నీళ్ళు లేక ఎంతో అవస్థ పడిపోతూన్నారట" అంటూ వాళ్ళు పడే కష్టాలని వర్ణించి చెప్తూ "పాపం వాళ్ళు కాలి నడకన తాగే నీళ్ళకోసం మూడు నాలుగు మైళ్ళు వెళ్ళవల్సి వస్తుందట. పాపం ఎంత కష్టపడుతున్నారో."

అంటూ వాచ్ చూసుకుని "అరెరె! టైము అయిపోయింది తొరగా నాయర్‌ని కాఫీ యివ్వమను" అంటూ తింటూన్న టిఫిన్ వదిలి చెయ్యి కడిగి లేచి డ్రెస్సింగ్ టేబిల్ ముందు నిల్చుని కోటూ, నెక్‌టై సరి చూసుకుని నాయర్ అందించిన కాఫీ తాగుతూ వుండగానే "ఫోన్ కాల్" రావ టంతో ఆ కప్పు అక్కడే వదిలేసి ఫోనులో అవతలవారితో మాట్లాడి అటునించి అటే కారులో వెళ్ళిపోయాడు.

కిరణ్మయి పేపర్ అందుకుని మరో సారి చదివి పెద్దగా నవ్వుకుంది. వీళ్ళకి నీళ్ళే లేవుట! యెందుకనీ! పేదరికం కారణంవల్ల కావచ్చు. కానీ నాకు ఈ యింట్లో యే కుళాయి దగ్గరకి వెళ్ళి తిప్పినా ధనాధన నీళ్ళు ప్రవాహంలా వురుకులూ పరుగులతో వస్తాయి. డబ్బు నీళ్ళనే కాదు మరేదైనా సృష్టిస్తుంది, అనుకుంటూ యింట్లోని అన్ని పంపులూ తిప్పేసింది. ప్రవాహంలా వచ్చే నీటిని చూస్తూ నవ్వుకుంది.

నీళ్ళు వేస్టుగా పోతున్న శబ్దానికి నౌకర్లు వచ్చి పంపులు కట్టేయబోతూ యజ మానురాలిని చూసి వెనక్కి వెళ్ళిపోవటం

చూస్తే మరీ సంతోషంగా అన్పించింది.

కిరణ్మయికి ఆ విషయం హఠాత్తుగా యిప్పుడు గుర్తుకు వచ్చింది. "మమ్మీ వాటర్" అంటున్నాడు బాబు మళ్ళీ.

ఈ కారు ఇలా మధ్యలో ఆగిపోతుందేమో అనుకుంటే ఓ కూజాడు నీళ్ళు వెంట తెచ్చి వుండేది. కానీ అనుకోకుండా ఇలా జరిగింది. ఇప్పుడెలా, ఎండతీవ్రత మరీ హెచ్చుతోంది. కిరణ్మయి ఆ ఎండలో నిల్చోలేకుండా వుంది. కొడుకు ముఖం వాడిపోయి వుండటం చూస్తే గుండె పిండేసినట్లుగా వుంది.

"ఇదేమిటి! యెప్పుడూ ఇలా జరగలేదే! నాకు.... నాకు ఒక్క గ్లాసుడు నీరు దొరకదా!"

ఆమెలోని 'అహం' దెబ్బతింటోంది. తన ఐశ్వర్యం అంతా కట్టకట్టుకుని కళ్ళలో మెదిలింది. కానీ ఏం ప్రయోజనం. ఈ రోడ్డుమీద అసలు మనిషి సంచారమే లేనట్లుంది. బహుశా ఈ యెండకి భయపడి యెవ్వరూ నడవటంలేదేమో.

తల తిప్పి ఇటూ అటూ చూస్తోంది. దూరంగా ఏదో లారీ వస్తూన్న శబ్దం అయి ఆశగా చూస్తూ ఆపమని చేతులు వూపుతూ నిల్చుంది. ఆ లారీ వేగంగా వెళ్ళిపోయింది. దారిలోని యిసుక గాలిలో కల్సివచ్చి కిరణ్మయి ముఖాన పడింది.

"ఛీఛీ" ముఖం రెండు చేతులతోనూ కప్పుకుంది. కోపం వుద్ధృతంగా వచ్చేసింది కానీ, ఆ కోపంవల్ల ప్రయోజనం యేమిటి! అప్పటికే లారీ చాలా దూరం వెళ్ళిపోయింది.

"మమ్మీ నీళ్ళు" తడారిపోయిన పెదవులని నాలికతో తడుపుకుంటూ అడిగాడు ఖరీదైన బట్టలు వేసుకున్న బాబు.

"యిస్తాను బాబూ! యిప్పుడే యిస్తా" కారు కదపటం తన వల్ల కాదు అన్న నిర్ధారణ చేసుకుని లోలోపల గాభరా పడిపోతూనే పైకి కొడుక్కి ధైర్యం చెప్తోంది.

"ఇంకా యెప్పుడూ" బాబు ఏడుపు మొదలుపెట్టాడు.

"అరెరె! ఏడవకు నాయనా!"

"నీళ్లు లేవుగా-ఎలా యిస్తావు మమ్మీ నువ్వు అబద్ధాలు చెప్తున్నావు."

కిరణ్మయి కొడుక్కి ఏం జవాబు చెప్పాలి అని తికమక పడిపోయింది. మరిపించాలని ప్రయత్నించింది. కానీ ఆ యెండకి తనకీ దాహంతో నోరు యెండిపోతోంది. ఒక్క గ్లాసుడు నీళ్ళు కావాలి. ఒకే ఒక్క గ్లాసుడు నీళ్ళు. కానీ యెలా.

ఛీ, ఈ కారు యిక్కడిలా ఆగిపోకపోతే ఈ పాటికి వాళ్ళు ఇల్లు చేరుకుని వుండేదాన్ని అనుకుంది. తన కారునీ తననీ చూస్తేచాలు వాళ్ళంతా పడి చస్తారు. "కిరణ్మయి వచ్చింది వచ్చింది" అంటూ. ఒకర్ని ఒకరు తోసుకుంటూ వచ్చి పలకరిస్తారు. "కాఫీ కావాలా! హార్లిక్స్ కావాలా కోకో కోలా కావాలా?"

ఇలాంటి ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేస్తూ తను కట్టుకున్న చీర మాచింగ్, నగలనీ చూసీ చూడనట్లుగా చూస్తారు. అబ్బ యెంత బాగున్నాయో! అన్నట్లున్న ఆ కళ్ళలోవి మెరుపుని తను చూసి చూడనట్లు నటిస్తూ కబుర్లలో పడుతుంది. వాళ్ళలో కొందరు "ఈ చీరె ఖరీదెంత! యెక్కడ కొన్నావ్?" అని ప్రశ్నిస్తారు. కానీ కొందరు ప్రశ్నించరు - అలాంటి వాళ్ళని చూస్తే తగని చికాకు కిరణ్మయికి.

నేనింకా రాలేదని అందరూ యెదురు చూస్తూ వుంటారు. అలా వాళ్ళని నిరీక్షింపజేసి కాస్త ఆలస్యంగా వెళ్ళటంలో యెంత ఆనందం వుందో కిరణ్మయికి బాగా తెల్సు. యివాళ అలాగే చాలా ఆలస్యంగా బయలుదేరింది. కానీ కాస్త ముందుగా బయలుదేరివుంటే కనీసం వాళ్ళ యింటికి వెళ్ళే గెస్టుల కార్లున్నా యీ దారిలో కన్పించి వుండేవి. వాళ్ళు కాస్త హెల్ప్ అయినా చేసి వుండేవారు. అనుకుంటూ జీవితంలో మొటమొదటిసారిగా కాస్త ఫీలయింది కిరణ్మయి 'లేట్'గా బయలుదేర కూడదు అనుకుని.

"మమ్మీ దాహం. నోరెండిపోతోంది."

కిరణ్మయి ఆలోచనల నుంచి బైట పడింది. యింత ఎండలో నీళ్ళు దొరికేలా లేవు. అవి దొరక్కపోతే! బాబు నోరు యెండిపోతే! కిరణ్మయి గుండె గుబగుబలాడింది. వళ్ళంతా చెమటలు ధారగా కారుతున్నాయి కట్టుకున్న సరికొత్త పట్టుచీర మరీ బరువుగా అన్పిస్తోంది. బాబు "నీళ్ళు-నీళ్ళు" అంటున్నాడు. పెద్దగా అరిచి అరిచి యింక ప్రాణం శోష వచ్చినట్లుగా అయినట్లు హీనస్వరంతో "నీ....ళ్ళు....నీళ్ళు..." అంటున్నాడు. కిరణ్మయికి కన్నీళ్ళు వుబికి వచ్చాయి.

పాడు యెండ, ప్రాణం తీస్తోందే! భగవాన్ యిప్పుడెలా!

కళ్ళు తుడుచుకుంటూ మళ్ళీ ఆశగా చూసింది కన్పిస్తూన్నంతవరకూ.

దూరంనుంచి తనవైపుగా యిద్దరు నడిచి వస్తున్నారు. ఒక వయస్సు మళ్ళిన అరవైయేళ్ళ ముసలాయన యెండ తగలకుండా గొడుగుని యెత్తి పట్టుకున్నాడు నెత్తిమీద నీళ్ళ కుండతో నడవలేక నడిచి వచ్చే వయస్సు మళ్ళిన ముసలామెకి. అతని భార్యకాబోలు అనుకుంది కిరణ్మయి!

వాళ్ళిద్దరూ దగ్గరగా వచ్చారు. తెల్లగా మెరిసిపోయే కారునీ, శ్రీమంతురాలులా కన్పించే కిరణ్మయినీ ఓసారి యెగాదిగా చూసి మళ్ళీ ముందుకు సాగుతూన్నారు. ముసలామె అతుకుల చీరె ముసలాయన కొంరులు పట్టిన పంచె వారి స్థితిని తెలియజేస్తూనే వుంది. కిరణ్మయి వాళ్ళు పల్కరిస్తారని ఆశపడింది. వాళ్ళు మౌనంగా వెళ్ళిపోవటం చూసి లోలోపల 'అహం' పోలా అని మూలుగుతున్నా తగ్గించుకుని,

"ఇదిగో ఓ ముసలాయనా!" అంటూ కేక పెట్టింది. అతను ఆగి వెనక్కి తిరిగి చూస్తూ "ఏమ్మా నన్ను పిల్చారా!" నమ్మలేనట్లు చూస్తూ అడిగాడు.


"నిన్నే ఇలా రండి యిద్దరూ."

చాలా దూరం నుంచి నడిచిరావటంవల్ల వచ్చిన అలసట వాళ్ళ ముఖాల్లో స్పష్టంగా కన్పిస్తోంది. అయినా దగ్గరగా వచ్చారు.

"ఆ కుండలోవి నీళ్ళేనా?"

"అవును. తాగే మంచినీళ్ళు."

కిరణ్మయికి వాళ్ళ అడగాలంటే యింకా అభిమానంగానే వుంది. బాబు తోటకూర కాడలా వేలాడుతూ వెళ్ళి కారులో పడుకుండిపోయాడు పది నిమిషాలక్రితం. యెండిపోతూన్న పెదవులని నాలికతో తడుపుకుంటూ కారు అద్దంలోనించి తల్లినీ,



వాళ్ళనీ ఆశగా చూస్తూ మెల్లగా లేచి కూర్చున్నాడు.

"యిదిగో చూడండి. మా కారు యెందుకో కదలటంలేదు. మాకు చాలా దాహం వేస్తోంది కాసిని నీళ్ళు యివ్వండి" అంది యెలాగో.

"యేమిటీ? నీళ్ళా? యివ్వాలా అమ్మో" ముసలామె కళ్ళు యింతింత చేసుకుని అపురూపమైన వస్తువుని పట్టుకున్నట్లుగా నీళ్ళ కుండని గట్టిగా పట్టుకుని అంది. కిరణ్మయిని క్రిందనించి పైకి ఓమారు పరీక్షగా చూసింది. అంతే ముఖం తిప్పేసుకుని మొగుడితో 'పద పోదాం' అంది.

కిరణ్మయి గుండె దడదడ లాడింది. గాభరాగా చేతిలోని బేగ్ తెరిచి రెండు నోట్ల కట్టలుతీసి ముసలాయనకి అందిస్తూ.

"యిదిగో మీరు నీళ్ళు నాకు వూరికే యివ్వక్కర్లేదు. ఈ డబ్బు తీసుకుని యివ్వండి" అంది. ముసలాడు నవ్వేశాడు. కిరణ్మయివైపు ఓమారు నిశితంగాచూశాడు.

"చూడమ్మా! ఆ డబ్బు మా కెందుకూ! వూరు పొమ్మంటోంది, కాడు రమ్మంటోంది. యిప్పుడు ఆ డబ్బుతో యేం యే సుఖాలు కొనుక్కోవాలిగనక. కోస దూరం యెండలో నడిచివెళ్ళి నీళ్ళు తెచ్చుకోవాలి. ఈ ముసలిదాన్ని ఈ నీళ్ళ కోసం చాలా కష్టపెడుతున్నా యిప్పటికే. ఈ నీళ్ళు దాచుకుని నాలుగు రోజులు తాగాలిమేం. మీరంటే డబ్బున్న మారాజులు. యేది కావాలన్నా కాళ్ళదగ్గరికి తెప్పించుకోగలరు. కనక మేంపోతున్నాం. పదవే."

యిద్దరూ రెండడుగులు ముందుకు వేశారు. కిరణ్మయి యెండకి కందిపోయిన ముఖాన్ని కర్చిఫ్‌తో తుడుచుకుంటూ-

"బాబ్బాబు! పోనీ నా బాగ్‌లో వున్న డబ్బంతా యిచ్చేస్తాను. కాసిని నీళ్ళివ్వండి. బాగ్‌లోని అయిదు వందలూ కర్చీఫ్‌లోకి వంచి మూటలా పట్టుకుని ఇవ్వబోయింది.

ముసలామె ముఖం చిట్లించింది. కోపంతో బుస్సమంది.

"యిదిగో! ఆ డబ్బు అంటే పడి చచ్చేది మీలాంటి భాగ్యవంతులే. ఆ డబ్బు ఇంకా ఇంకా కూడేసుకుని దాంతో సుఖాలు కొనుక్కోవాలనీ పిల్లలకి డబ్బు పాతర్లు వేసి అప్పగించాలనీ వ్యామోహపడతారు. చూడూ ఆ 'డబ్బు' అంటే మాకేం విలువ లేదు. యెందుకంటే మాకు ఆశలు లేవు గనక. ఆ డబ్బుతో అసలు కావల్సినదేదీ కొనలేం గనుక. ప్రాణానికి ప్రాణంగా పెంచిన కూతురు ప్రాణం పోతూంటే ఆసుపత్రికి తీసుకెళ్ళటానికి ఈ రోడ్డు మీదే నీలాంటి వాళ్ళ కార్లు ఎన్ని పోతున్నా ఆపమని ప్రాధేయపడి అడ్డం పడ్డా మామీద దుమ్ముకొట్టి వెళ్ళిపోయిన మానవత్వంలేని మీ భాగ్యవంతులంటే నాకు మంట. మీ డబ్బు అంటే నాకు మంట. ఆలస్యంగా ఆసుపత్రికెళ్ళినా నా కూతురి ప్రాణాల్ని రక్షించలేక పోయిందీ డబ్బు. ఎందుకది. ఏం జేసుకోను. అందుకే అది మాకొద్దు."

కిరణ్మయికి ముసలామె మాటలు చెవికి ఎక్కటంలేదు. అసందర్భంగా మాట్లాడుతోంది అన్న కోపం వచ్చేస్తోంది. అయినా నిగ్రహించుకుంటోంది. ముసలాయన్ని బ్రతిమిలాడింది.

"చూడమ్మా అసలే దీనికి శక్తిలేదు. లేకుంటే ఈ కుండెడు నీళ్ళూ నీకిచ్చి మళ్ళీ తెచ్చుకునే వాళ్ళం. మా వూరి చుట్టుపట్ల నాలుగు మైళ్ళ దూరంలో నీటిచుక్క తాగేందుకు దొరకటంలేదు."

"బాబూ పోనీ ఈ డబ్బుతోబాటు నా ఈ నగలన్నీ కూడా యిచ్చేస్తాను. యివన్నీ చాలా ఖరీదైనవి. చాలా డబ్బు వస్తుంది" నగలన్నీ తీస్తోంది కిరణ్మయి,

ముసలాయన చిరునవ్వు నవ్వాడు.

"చూడమ్మా దాహాన్ని 'నీళ్ళు' తీరుస్తాయి కానీ ఈ డబ్బు ఈ క్షణంలో దాహాన్ని దీర్చలేదు కదూ!"

కిరణ్మయి ముఖం నల్లగా మాడిపోయింది.

"అయ్యో! నేను నీళ్ళు అడిగేది నా కోసం కాదు. అదిగో అటు చూడండి ఆ కారులో పడివున్న నా ప్రాణానికి ప్రాణమైన యెనిమిదేళ్ళ పసివాడికి. దాహంతో నోరెండిపోయి శోష వచ్చి పడిపోయేందుకు సిద్ధంగా వున్నాడు. మీకు నమస్కారం చేస్తాను. నా బిడ్డకి కాసిని నీళ్ళివ్వండి."

బాబు ఇందాకటినించీ ఆశగా చూసి చూసి విసుగెత్తి యెలాగో నడిచి దగ్గరకి వచ్చేస్తున్నాడు. ముసలామె నెత్తిమీద వున్న నీళ్ళకుండవైపు ఆశగా చూస్తూ "మంచినీళ్ళు .... నీళ్ళు...." అంటూ ఆమె దగ్గరగా వచ్చేడు.

ముసలామె బాబుని తదేకంగా చూస్తూ వుండిపోయింది. బాబు తెల్లని ముఖం వడిలిపోయి వుంది. వేడి గాలికి పెదవులు తడారిపోయి వున్నాయి. ముసలామె మనసులో జాలి కాస్త కాస్తగా చోటు చేసుకుంటూ వుంది. అయ్యో చిన్నారిబాబు నోరెండిపోతోందా!

ముసలి దంపతులు ఆలోచనలో పడ్డారు. ఆమె భర్తవైపు చూస్తూ "ఇదిగో కుండ సాయంపట్టు దించుదాం" అనటం తడవుగా ఆయన గొడుగు ముడిచి నీళ్ళ కుండ దించటానికి సాయపడ్డాడు. ముసలామె వళ్ళంతా అప్పటికే చెమటలు కారిపోతున్నాయి. ఒకపక్క కుండ బరువుకి ఆయాసం వస్తూంటే రొప్పుతూనే రెండు చేతులూ ముంచి నీళ్ళు తీసి,

"రా నాయనా! నీళ్ళు తాగు" అంటూ అతని నోటికి అందించింది. అలా నాలుగు దోసిళ్ళు తాగేశాడు. పోవల్సిన ప్రాణం తిరిగి వచ్చినట్లు అయి కళ్ళు సంతోషంతో మెరుస్తూంటే "మమ్మీ! నీకూ నీళ్ళు కావాలా!" స్థాణువులా నిల్చుని అదంతా చూస్తున్న తల్లివైపు తిరిగి అడిగాడు.

"కావాలి" అన్న మాట పెదవులవరకూ వచ్చి ఆగిపోయింది. ముసలాయన కుండ యెత్తి మెల్లగా కిరణ్మయి చేతిలో నీళ్ళు వంపాడు. ముసలామె :

"నీళ్ళు చాలునా బంగారు బాబూ" అంటూ ముద్దుగా అడుగుతోంది. 'చాలు' అంటున్నాడు బాబు.

"ఆ.... యెండెక్కిపోయింది. పద పోదాం." భర్త అనటంతో.

"కుండ యెత్తు! ఆ... ... బాబూ వెళ్ళొస్తా" అంటూ బయలుదేరింది.

ముసలాయన యథాప్రకారం చిల్లుల గొడుగు తెరిచి ఆమెకి నీడ పడుతూ వెంట నడుస్తున్నాడు.

ఆ యిద్దరికీ కిరణ్మయి కృతజ్ఞత చెప్పాలనుకుందే కానీ పోవల్సిన ప్రాణం నిల్చి బాబు సేదతీరిన ఆనందంతో క్షణం ఆ మాట మర్చింది. వెంటనే గుర్తుకివచ్చి చూసేసరికి వాళ్ళిద్దరూ దూరంగా వెళ్ళిపోతున్నారు.

"అరె! కనీసం డబ్బు అయినా తీసుకోలేదే" అనుకుంది.

ఇంతలో ఓ ఫియట్ కారు స్పీడుగా వెళ్ళిపోతూ కిరణ్మయి చేతులు వూపటంతో ముందుకుపోయినా మళ్ళీ అలాగే వెనక్కి వచ్చి ఆగింది. అందులోనించి డ్రైవర్ కిందకి దిగాడు. వెనక సీటులో సూటులో వున్న యువకుడు కళ్ళద్దాలతోనే చూశాడు ప్రశ్నార్థకంగా.

కిరణ్మయి చెప్పింది. డ్రైవర్ కారు దగ్గరికి నడిచాడు. అతనూ డోర్ తెరుచుకుని దిగి కిరణ్మయి కారు దగ్గరకి నడిచి వంగి మిషన్‌లు చూస్తూ డ్రైవర్‌కి ఏదో చెప్తున్నాడు. డ్రైవర్ ఏదో సర్ది,

'కారు స్టార్ట్ చేయండి' అనటం తడవుగా కిరణ్మయి డ్రైవింగ్ సీటులో కూర్చుంది.

ఉచితం !! **ముత్యాల సరాలు** FREE !!

# దైవ శాంతి

ఈమధ్య హైదరాబాదు సమీపములో వున్న పల్లెటూరిలో ఒక వైద్యుని హత్య చేసి అతని నిర్జీవ కాయాన్ని నీటి కాలువలో పడవేశారు. హత్య జరిగిన స్థలములో దొరికిన ఒక చేతి గడియారపు ఆనవాలుతో, ఆ పల్లె ప్రజలు హంతకుణ్ణి పట్టుకొన్నారు. అతడు కూడా ఒక వైద్యుడే. తాను హతమార్చిన వైద్యునికున్న రాబడి, పలుకుబడి, తనకు లేదనే అసూయతో అతన్ని హత్య చేశాడు. ఒకరోజు గడవక ముందే వాడు పట్టుబడ్డాడు. వాడు చేసిన దారుణ క్రియకు ప్రతీకారంగా, వాణ్ణి పట్టుకొని ఆ పల్లె ప్రజలు పోలీసులు రాకముందే, రాళ్ళు రువ్వి వానిని హతమార్చి వాడు హత్య చేసిన వైద్యుని శవం దగ్గరకు ఈడ్చివేశారు.

కంటికి కన్ను, పంటికి పన్ను, దెబ్బకు దెబ్బ తియ్యటం మానవుల నైజగుణం. ఉన్నతమైన విద్య నభ్యసించిన వారిలో కూడా, విశాలమైన భావాల ఉన్నతమైన సుగుణాలు లోపించినప్పుడు విద్యావంతులకు, విద్యాహీనులకు భేదం కనపడదు. ఓర్పులేనితనం, ఈర్ష్య, అసూయ, కక్ష, ద్వేషం, ప్రతీకారం ప్రదర్శించుటలో అనాగరికులు, నాగరికులు, విద్యావిహీనులు, విద్యావంతులు పట్టణ వాసులు, పల్లె ప్రజలు ఏకరీతిగానే ప్రవర్తిస్తున్నారు. మన విద్యా విధానములో ఎంత క్రొత్త మార్పులు తెచ్చినా, మానవుల దుష్ట హృదయం మారదు. సంస్కారం ఉన్నంత మాత్రాన ఉన్నతమైన సుగుణాలు కూడా ఉండగలవని ఎవ్వరూ చెప్పలేరు.

మానవ హృదయంలో వేరు పారియున్న ద్వేషములు, పగలు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మమతలు, అల్లరితో కూడిన ఆటపాటలు, వీటన్నిటిని ఉన్నత విద్యా వ్యాసంగం వలన అరికట్టలేము. దైవశక్తి వలన మానవ హృదయం మార్చబడితేనే మినహా మానవుడు వీటిమీద విజయం సంపాదించలేడు.

జీవితంలో ఎదురయ్యే ప్రలోభాల పరిస్థితులను ప్రశాంతంగా ఎదుర్కొనుటకు దైవ శాంతి ఒక్కటే మనకు తోడ్పడగలదు. లౌకికరీతిగా సమస్యలు సమకూడి జరిగినప్పుడు కలిగే మనో నెమ్మది నిజమైన మనశ్శాంతి కాదు. హృదయంలో, పెను తుఫానులు, ప్రతీకార జ్వాలలు చెలరేగినప్పుడు వాటిని చల్లార్చి, యథార్థ జీవితానికి, ప్రశాంతి కొనసాగించు బోధనలను, బాధలను, కష్టాలను, కన్నీళ్లను ఎదుర్కొనుటకు శక్తినిచ్చేదే నిజమైన "శాంతి" క్రీస్తు ప్రభు. ఈ 'శాంతిని' ఎరిగిన వాడు గనుక ఆ సిలువ మ్రానుమీద మానవుడెవ్వడూ సహించని, మహాఘోర బాధలను అనుభవిస్తూ, దానిని కలుగచేసిన వారి కోసం "తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరెరుగరు. వీరిని క్షమించుమని" ప్రార్థించాడు. ఈనాడు కూడా ఆ ప్రభువు తనయందు విశ్వసించిన వారిని ఆ 'శాంతి' ని అనుగ్రహించుటకు సిద్ధంగా ఉన్నాడు. "శాంతిని మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే మీ కనుగ్రహించుచున్నానని" పలికిన క్రీస్తు గూర్చి తెలుసుకొన్నారా?

—వదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీకు బైబిలుకు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలంటే, ఒక పోస్టు కార్డు మీద మీ అడ్రసు స్పష్టంగా వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము. Hope

ఎస్. జాన్ డేవిడ్,
నిరీక్షణ,
పోస్టుబాక్సు: 12,
చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా (A. P.)
A. M. G.

**Gospal Message inserted by Mr. S. John David for A. M. G. Through Hope Advertising.**

కారు స్టార్ట్ అయింది. కిరణ్మయి సంతోషానికి హద్దులేదు మామూలు ధైర్యం, యేదో కొత్త శక్తి వచ్చేశాయి. అమ్మయ్య అనుకుని తల యివతలపెట్టి నూటు యువకుడికి థాంక్స్ చెప్తూ తన వివరాలు చెప్పాలనీ అతన్ని తన యింటికి టీకి రమ్మని పిలవాలనీ యెన్నో అనుకుంది. కానీ అతను అసలు మాట్లాడేందుకే అవకాశం యివ్వకుండా—

"వస్తాం" అని కారులో వెళ్ళి కూర్చుంటూ వుంటే,

"మెనీ మెనీ థాంక్స్" అంది చిరునవ్వుతో.

"ఇది చాలా చిన్న విషయం. ఈ ప్రయాణాల్లో సాటి వాళ్ళకి చేయవలసిన కనీస ధర్మం. యిందుకు థాంక్స్ అన్నిసార్లు చెప్పటం యెందుకు మరి వస్తాం". అనటం తడవుగా ఆ కారు వెళ్ళిపోయింది.

బాబు సంబరపడిపోతూ "మమ్మీ కారు పోనివ్వు" అంటూ త్వర పెడుతున్నాడు.

"మనిషి కనీస ధర్మం" అనేమాట జరిగిపోయిన యెన్నో విషయాలని గుర్తుకి తెస్తోంది. నీ వెంతవరకూ కనీస ధర్మాన్ని నిర్వర్తించావు; అని నిలదీస్తోంది మనస్సు.

మనిషిలో దయా ధర్మం లేకపోతే యివాళ యిక్కడ బాబు యేమైపోయి వుండేవాడు; ఈ కారు కదిలి వుండేదా; కదలకుంటే యిద్దరం యేమైవుండేవాళ్ళం.

ఇలాంటి యెన్నో ఆలోచనలు ఆమెని చుట్టుముట్టాయి. 'ఆ... ఈ కారు చెడటం, వల్లకానీ ... లేకుంటే....' అన్న యెప్పటి 'అహం' మనస్సుని ఆక్రమించుకుంటూ వుంది. కానీ కిరణ్మయి ఆ అహాన్ని దూరంగా నెట్టే ప్రయత్నం చేస్తూ.

ఈ క్షణంలో నా దగ్గర యింత డబ్బు వున్నా గ్లాసుడు నీళ్ళని ఖరీదు చెయ్యలేకపోయింది కానీ ఆ వృద్ధ దంపతుల మనస్సులోని దయ బాబుని 'దాహం' నుంచే కాదు దాదాపు మృత్యువునించే కాపాడింది.

అసలిన్నాళ్ళూ అన్నింటికంటే డబ్బే గొప్పది అనుకునే కిరణ్మయికి అది ఒక్కటే కాదు. విలువైనవి చాలా వున్నాయి అనే యదార్థం యిప్పుడే తెల్సుంది. కారు మెల్లగా నడుపుతూ చూసింది.

ఆ ముసలి దంపతులు అలా నడిచి పోతూనే వున్నారు. వాళ్ళకి మనస్సులోనే నమస్కారం చేసింది. కారు ముందుకు దూసుకుపోతూ వుంది. ★